జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి బుధవారం 29 జూలై 2026 సంపుటి : 17 సంచిక :04 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:38 ۱ సూర్యాస్తమయం: 6:29 చంద్రోదయం: 5:41 ۱ చంద్రాస్తమయం: 5:07 తిథి: శుద్ధ చతుర్దశి సా. 5:34 వరకు, తదుపరి పౌర్ణమి నక్షత్రం: పూర్వాషాఢ మ. 1:25 వరకు, తదుపరి ఉత్తరాషాఢ యోగం: విష్కంభం రా. 12:53 వరకు, తదుపరి ప్రీతికరణం: వణిజ సా. 5:34 వరకు, తదుపరి భద్ర

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## ఊట బావులు.. ఉబికొచ్చే జలాలు

రేగోడ్(మెదక్): ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి..భూగర్భ జలాలు అడుగంటాయి. అనేక ప్రాంతాల్లో బావులు, బోర్లు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఒక ఊరిలో మాత్రం ఊటబావులు ఇప్పటికీ నిరంతరాయంగా నీటిని అందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నాయి. ఈ సహజ జలవనరుల ద్వారానే పంటలను కాపాడుకుంటూ గ్రామ రైతులు వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. మెదక్ జిల్లా రేగోడ్ మండలంలోని టి.లింగంపల్లి గ్రామం సహజ సిద్ధమైన ఊట బావులకు ప్రసిద్ధి. గ్రామంలోని పలు ప్రాంతాల్లో భూమి అడుగు నుంచి నిరంతరం ఉబికి వచ్చే ఈ బావులు తరతరాలుగా ప్రజలకు తాగునీరు అందిస్తూ , సాగునీటి అవసరాలు కూడా తీరుస్తున్నాయి. గ్రామంలో 5 ఊట బావులు ఉండగా, వ్యవసాయ క్షేత్రాల్లో 200లకు పైగా ఊట బావులు ఉన్నట్టు గ్రామస్తులు చెప్పారు.

### పంటలు సాగు

గ్రామంలో వరి, కూరగాయలు, ఇతర పంటలకు అవసరమైన నీటిని ఈ ఊట బావుల నుంచే అందిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో బోర్లు ఎండిపోయినా, ఇక్కడ సహజంగా ఉబికి వచ్చే నీటి కారణంగా పంటలు ఎండిపోకుండా సాగు కొనసాగుతోంది. దీంతో ఈ బావులు రైతులకు నిజమైన జీవనాధారంగా మారాయి. ఎన్నో దశాబ్దాలుగా ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ పూర్తిగా ఎండిపోలేదని రైతులు అంటున్నారు. అందుకే గ్రామ ప్రజలు ఇప్పటికీ ఈ బావులపైనే అత్యధికంగా ఆధారపడుతున్నారు.



## ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి




వికారాబాద్ జిల్లా ఉద్యానవన �
ఒ పట్టు పరిశ్రమల అధికారి శ్రీ ఎం.ఏ. సత్తార్ మంగళవారం కొడంగల్ నియోజకవర్గంలోని ఆయిల్ పామ్ రైతులు శ్రీ వెంకటరాములు గౌడ్ మరియు శ్రీ పోలేపల్లి వెంకట్ రెడ్డి గారి ఆయిల్ పామ్ తోటలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన శ్రీ ఎం.ఏ. సత్తార్ ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంట అని తెలిపారు. అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం, సమయానుకూలంగా ఎరువుల వినియోగం, సమర్థవంతమైన నీటి యాజమాన్యం,

## ప్రజల సమస్యలను పరిష్కరించడం మున్సిపల్ కౌన్సిలర్ల బాధ్యత




ప్రజలకు సేవ చేసే భాగ్యం జీవితంలో కొద్ది మందికే వస్తుందని,ఆ భాగ్యం కలిగిన మీరు ప్రజోపయోగ కార్యక్రమాలతో ఒక మంచి మున్సిపాలిటీగా పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని, ఇందుకోసం మున్సిపాలిటీలలో వార్డ్ మెంబర్ గా కౌన్సిలర్ గా ఎన్నుకోబడ్డ మీ విధులు, బాధ్యతలు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందిస్తున్న నిధులతో వివిధ పథకాల కింద మీరు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఏర్పాటు చేసిన ఈ ఒకరోజు సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జె. శ్రీనివాస రావు అన్నారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్,ఎన్.ఐ.యు.ఎమ్,ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్ వార్డ్ మెంబర్ల రెండవ విడత



## ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలి

### ఎస్ఐఆర్ ప్రక్రియపై కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం దిశానిర్దేశం

### చేవెళ్లలో ప్రవాస్ యోజన.. కార్యకర్తలతో కలిసి భోజనం, రాత్రి బస



# ప్రజల సమస్యలను పరిష్కరించడం మున్సిపల్ కౌన్సిలర్ల బాధ్యత

## మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశంలో వక్తలు

**శేరిలింగంపల్లి, జూలై 28 (ప్రజాజ్యోతి):** ప్రజలకు సేవ చేసే భాగ్యం జీవితంలో కొద్ది మందికే వస్తుందని,ఆ భాగ్యం కలిగిన మీరు ప్రజోపయోగ కార్యక్రమాలతో ఒక మంచి మున్సిపాలిటీగా పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని, ఇందుకోసం మున్సిపాలిటీలలో వార్డ్ మెంబర్ గా కౌన్సిలర్ గా ఎన్నుకోబడ్డ మీ విధులు, బాధ్యతలు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందిస్తున్న నిధులతో వివిధ పథకాల కింద మీరు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఏర్పాటు చేసిన ఈ ఒకరోజు సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జె. శ్రీనివాస రావు అన్నారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్,ఎన్.ఐ.యు.ఎమ్,ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్ వార్డ్ మెంబర్ల రెండవ విడత వర్క్ షాప్ ఎస్కీ కన్వెన్షన్ సెంటర్ లో మంగళవారం 28 జులై, 2026న జరిగింది.భైన్సా, ఖానాపూర్, నిర్మల్, మెట్ పల్లి, జగిత్యాల,కోరుట్ల,జమ్మికుంట, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ, రామాయంపేట, తూప్రాన్, భూపాలపల్లి, అశ్వారావుపేట,ఇల్లందు దేవరకొండ తదితర 43






మున్సిపాలిటీల కౌన్సిలర్లు సుమారు 700 మంది పాల్గొన్న సమావేశాన్ని సీనియర్ మున్సిపల్ అధికారులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.గత రెండు నెలల కింద మున్సిపల్ ఛైర్మెన్ లకు,వైస్ ఛైర్మెన్ లకు వాళ్ళ విధులు బాధ్యతలపై శిక్షణ అందించామని, రాష్ట్రంలోని 135 మున్సిపాలిటీలలోని కౌన్సిలర్లకు కూడా వారి విధులు బాధ్యతలపైనే కాకుండా తెలంగాణా మున్సిపల్ చట్టం 2019తో పాటుగా స్వచ్ఛ స్వచ్ఛ భారత్ మిషన్, నగరాభివృద్ధి గురించి సంబంధిత అధికారులు వివరిస్తారని శ్రీనివాస రావు తన స్వాగతోపన్యాసంలో అన్నారు. మున్సిపాలిటీలలోఇంటింటి చెత్త సేకరణ మొదలు తాగునీరు,పారిశుద్ధ్యం వీధి దీపాలు, మోరీలు,పార్కులు, పచ్చదనం ..ఇలా పుట్టుక నుండి చావు వరకు అన్నీ ప్రజలు సమస్యలేనని ఈ సర్వీసులన్నీ చేయాల్సిన బాధ్యత మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులదేనని సీనియర్ ఫ్యాకల్టీ ఇన్ స్పెగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు.ప్రభుత్వ స్థలాలు,మున్సిపల్ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత కౌన్సిలర్స్ పై ఉందన్నారు. సమావేశంలో అమృత్ నగరాభివృద్ధి గురించి రిటైర్డ్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ మోహన్ కుమార్, తెలంగాణ మున్సిపల్ చట్టం,స్వచ్ఛ భారత్ మిషన్ గురించి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ కె.ఫల్గుణ కుమార్, జల్ సంచాయి జన్ భాగీదారి గురించి మరొక జాయింట్ డైరెక్టర్ సంధ్య, అమృత్ లోని వివిధ కార్యక్రమాలపై జాయింట్ డైరెక్టర్ వి.మమత, జండర్ సెన్సిటైజేషన్ గురించి యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డాక్టర్ సునీతా రాణి ప్రెసెంటేషన్స్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమం కోర్డినేటర్ గా ఎన్ ఐ యు ఎమ్ శానిటేషన్ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకటేష్,ఎస్కీ నుండి నాగ మల్లేశ్వర్ రావు, ప్రకాష్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నమోదులో యువకులు చురుకుగా పాల్గొనాలి:

చందానగర్ ప్రజ్ఞా డిగ్రీ అండ్ పీ.జీ కాలేజ్ లో
ఎస్.ఐ. ఆర్ అవగాహన సదస్సు
విద్యార్థులు తమ తల్లి తండ్రులు మరియు వారి బంధువులకు ఎస్.ఐ. ఆర్ నమోదులో సహకరించాలి
మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి

**శేరిలింగంపల్లి, జూలై 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ ప్రజ్ఞా డిగ్రీ అండ్ పి.జీ కాలేజ్ లో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఎస్.ఐ. ఆర్ అవగాహన కల్పించడం జరిగినది.చదువుకునే విద్యార్థులు ఓటు ఉన్న వారు ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో ఓటు నమోదు చేసుకోవాలని,వారి తల్లితండ్రులకు,బంధువులకు ఫారం




నింపడం లో సహాయ సహకారాలు అందించాలని.మీ ఓటు... మీ హక్కు.. మీ బాధ్యత అని ప్రతి ఒక్కరు గ్రహించాలని,భారత ఎన్నికల సంగం చేపట్టిన ఎస్.ఐ. ఆర్ కార్యక్రమంలో అర్హులైన ఓటరు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా ధృవికరించుకోవలని,తరులకు కూడా సహకరించాలని,టు హక్కు కలిగి ఉంటేనే ప్రజాసౌమ్యం పరిరక్షణలో,సమాజంలో



గౌరవ మర్యాదలు ఉంటాయి అని,అందుకే ప్రతి ఒక్కరు ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంన్నీ విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.వి రాజు,చందర్ రావు,సలీం,శభన బేగం, శ్రీనివాస్(బాబులు),నగేష్ రెడ్డి,వంశీ రెడ్డి,జె.వీ.రావు అనంత రెడ్డి,అంజి యాదవ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జిగా బేగరి రాజు నియామకం

కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపిన బేగరి రాజు
పార్టీ బలోపేతమే లక్ష్యం.. చేవెళ్లలో టీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేస్తాం

**మొయినాబాద్ :జూలై 28 (ప్రజా జ్యోతి)**దతెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జిగా బేగరి రాజును తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన కల్వకుంట్ల కవితకు బేగరి రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం నూతన ఇన్‌చార్జి బేగరి రాజు మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలో ఎస్సీ ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, దశాబ్దాలుగా దళితుల అభివృద్ధికి ఆశించిన స్థాయిలో కృషి జరగలేదని పేర్కొన్నారు. కల్వకుంట్ల కవిత నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ విద్య, ఉపాధి, వైద్యం, వ్యవసాయం, సామాజిక న్యాయం అనే పంచజన్య లక్ష్యాలతో ముందుకు సాగుతుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు నాయకత్వ అవకాశాలు కల్పిస్తూ ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన ధ్యేయమని వివరించారు.
ఇతర రాజకీయ పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, ఇది పార్టీపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ చేవెళ్ల నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అవకాశం కల్పించిన టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్, మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షులు యండి అన్వార్ ఖాన్, మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి, షేక్ నూర్ భాయ్, సంగరి నగేష్, ఏనుగు సంజీవ్ రెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి,



కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, సంతోష్ కుమార్, బొక్క రవీందర్ రెడ్డి, మాలని రాజు, యండి యూనిస్, చాకలి విక్రమ్, చాకలి వినోద్ కుమార్, కుమ్మరి పవన్, మల్లేష్ తదితర నాయకులకు బేగరి రాజు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ఇన్‌చార్జికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తమకు నచ్చిన వారికి నజరానా నచ్చని వారికి జరిమానా అనే విధంగా హైడ్రా వ్యవహరించింది

బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్
పేదల పక్షాన బిఆర్ఎస్ చేసిన పోరాటానికి ప్రతిఫలమే ఈ ఫలితం.
సిట్టింగ్ హై కోర్ట్ జడ్జితో హైడ్రా ఆగడాలు, దోపిడీపై పై సత్వర విచారణ చేపట్టాలి : బిఆర్ఎస్ పార్టీ డిమాండ్...

**కుత్బుల్లాపూర్ జులై 28(ప్రజా జ్యోతి )** హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యవహార తీరుపై రాష్ట్ర హైకోర్ట్ చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తూ ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మీడియ ముఖంగా హైడ్రా ద్వారా ప్రభుత్వం సాగించిన దురాక్రమ పాలన, హైడ్రా కమిషనర్ వ్యవహార శైలిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను తొలగించాలని హై కోర్టు ఇచ్చిన ఆదేశం పేద ప్రజల విజయం ,అధర్మం పై ధర్మం సాధించిన విజయం. హై కోర్టు తీర్పు బీ ఆర్ ఎస్ పేదల పక్షాన సాగిస్తున్న పోరాటానికి వచ్చిన ప్రతిఫలం.
రేవంత్ రెడ్డి హిట్లర్ పోకడలకు ఈ తీర్పు చెంప పెట్టు. ఏ వ్యవస్థలైన బాబా సాహెబ్ అంబెద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం పని చేయాల్సిందే కానీ ఎనుముల రేవంత్ రెడ్డి రాజ్యాంగం ప్రకారం కాదని హైడ్రా కమిషనర్ ను తొలగించాలని ఇచ్చిన తీర్పు రుజువు చేసింది.రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ కిందే హైడ్రా పని చేస్తోంది.
హై కోర్టు తీర్పు తో రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖల మంత్రిగా కొనసాగే నైతిక అర్హతను కోల్పోయారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్టే రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలి.విపత్తుల సమయం లో ప్రజలకు అండగా ఉండాల్సిన హైడ్రా ప్రజలను విపత్తుల్లోకి నెడుతోంది. తమకు నచ్చిన వారికి నజరానా నచ్చని వారికి జరిమానా అనే విధానాన్ని అమలు చేయడానికి రేవంత్ రెడ్డి హైడ్రా ను దుర్వినియోగం చేస్తున్నారు. హైడ్రా తో ప్రజలకు జరిగిన మేలు గోరంత ..జరిగిన నష్టం కొండంత. హై కోర్టుకు సారీ చెప్పిన రంగనాథ్ తనను తొలగించాలని న్యాయస్థానం ఆదేశం ఇచ్చిన తర్వాత తన చర్యలని సమర్థించుకోవడం ఎంతవరకు సబబు ?న్యాయ వ్యవస్థను గౌరవిస్తారా లేదంటే ఓ వ్యక్తి దుర్మార్గాలను ప్రోత్సహిస్తారా రేవంత్ రెడ్డి తేల్చుకోవాలి. బుల్డోజర్ రాజ్ వైపా రూల్ బుక్ వైపా అనేది రేవంత్ రెడ్డి నిర్ణయించుకోవాలి.హైడ్రా లాంటి వ్యవస్థ పేద,మధ్యతరగతి వర్గాల పాలిట హైడ్రోజన్ బాంబు లా మారింది.అందుకే మా అధినేత కేసీఆర్ బీ ఆర్ ఎస్ అధికారం లోకి వచ్చిన వెంటనే హైడ్రా భూతాన్ని తరిమికొడతామని ,మొదటి నిర్ణయం ఇదే అవుతుందని జగిత్యాల సభలో కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు.రంగనాథ్ పోయి ఇంకో రంగయ్య వచ్చినా రేవంత్ హిట్లర్ పోకడలు మానక పోతే హైడ్రా తీరు మారదు. చేసిన దుర్మార్గాలు చాలవన్నట్టు హైడ్రా కు మరిన్ని అధికారాలు కట్టబెట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. బిఆర్ఎస్ నేతల రక్తం తో పొలాలు పండించాలన్న రేవంత్ రెడ్డి హైడ్రా తో ప్రజల రక్త మాంసాలు కండ్ల జూస్తున్నారు. తనకు హిట్లర్ ఆదర్శమన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్ప ఈ దేశం లో ఎవరైనా ఉన్నారా? రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతూ నీతులు చెబుతారు.రాష్ట్రంలో రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న రేవంత్ రెడ్డి పై రాహుల్ గాంధీ మౌనం అనేక అనుమానాలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ బ్లాక్ మెయిల్ కు రాహుల్ గాంధీ కూడా భాదితుడిగా మారి రాష్ట్రం లో రాక్షస పాలన నడుస్తున్నా దృతరాష్ట్రుడిలా



మారిపోయారా ? రాహుల్ గాంధీ అధికారం లోకి వస్తే జెన్ జీ తరానికి విద్యాశాఖ మంత్రిగా భాద్యతలు అప్పగిస్తామని రేవంత్ చెప్పడం మిలీనియం జోక్. రాహుల్ అధికారంలోకి వస్తే రేవంత్ రెడ్డి మంత్రులను నియమిస్తాడా ? ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టు ఉంది రేవంత్ వ్యవహారం.విద్యా శాఖ మంత్రిగా రేవంత్ విఫలమయ్యారు. జెన్ జీ మీద అంత ప్రేమ ఉంటే తన స్థానం లో 30 యేండ్ల లోపున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే ను విద్యా శాఖ మంత్రిగా నియమించొచ్చు కదా.
రోజుకో డ్రామా ,దినానికో డైవర్షన్ తో రేవంత్ రెడ్డి ప్రజలను మభ్య పెట్టాలనుకుంటున్నారు. ప్రజలకు రేవంత్ మాయ మాటలన్నీ అర్థమై పోయాయి ..ఇక మసిపూసి మారేడు కాయ చేస్తానంటే కుదిరే కాలం పోయింది.హైడ్రా కమిషనర్ పై హైకోర్టు తీర్పు తో రేవంత్ రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైంది.హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను తొమ్మిది తలల సర్పమని హై కోర్టు అంటే రేవంత్ రెడ్డి ని పది తలల రావణుడని ప్రజలు అంటున్నారు.రేవంత్ రావణ పాలన పోవడం ఖాయం కేసీఆర్ రాముడి పాలన రావడం ఖాయం.

## వైసీపీ సీనియర్లలో అసంతృప్తులు

**నెల్లూరు :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎటు వెళ్తుందో తెలియడం లేదు. ఆ పార్టీ సీనియర్లలో ఆందోళన అదే. ప్రజా పోరాటాలు చేయడం లేదు. ప్రజా ఆందోళనలు నిర్వహించడం లేదు.. జాతీయస్థాయిలో జరుగుతున్న పెద్ద ఉద్యమాలకు మద్దతు తెలపడం లేదు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చుట్టూ వివాదాలు, కేసులు నడుస్తున్నాయి. అలాగని గత ప్రభుత్వ హయాంలో జరిగిన కేసులు కావు. ఇందులో నేరుగా కూటమి ప్రభుత్వం కలుగజేసుకోవడం లేదు. కానీ ఒక్క వైసీపీ నేతపై కేసు నమోదు అవుతుంది. అరెస్టుల పర్వం నడుస్తోంది. దీనిపైనే వైసీపీలో సీనియర్లు ఆందోళన చెందుతున్నారు. వ్యక్తిగత వ్యవహార శైలితో పార్టీని కొంతమంది నేతలు డ్యామేజ్ చేస్తున్నారన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. ఇది పార్టీ పై ప్రతికూలత చూపుతోందన్న ఆవేదన సీనియర్లలో ఉంది. ఇన్ని రోజులు అధినేత జగన్మోహన్ రెడ్డి ఏం చేసినా ఊరుకున్నామని.. ఇకనుంచి ఊరుకోబోమని వారు చెబుతున్నారు. హెచ్చరించినంత పని చేస్తున్నారు.కొద్ది రోజుల కిందట సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పార్టీలోనే పవర్ఫుల్ నేత ఆయన. మరి ఎందుకు ఆ స్థాయిలో మాట్లాడడం లేదు అని రిపోర్టర్ ప్రశ్నించేసరికి పెద్దిరెడ్డి వింత సమాధానం చెప్పారు. తమ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆవేదనతో సంకేతాలు ఇచ్చారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని.. తాను అటువంటిదే కోరుకుంటానని.. తమ పార్టీ నేత అంబటి రాంబాబు లా మాట్లాడను అంటూ చురకలు అంటించారు. అయితే అది అంబటి రాంబాబు నువ్వు ఉద్దేశించింది కాదు. తెర వెనుక జగన్ వైఖరిని తప్పు పట్టడమే దాని ముఖ్య ఉద్దేశం. ఒక్క పెద్దిరెడ్డి మాత్రమే కాదు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు లాంటి సీనియర్ నేతలు వైసీపీలో అనవసర వ్యాఖ్యలు చేసే నాయకుల వైఖరిని తప్పుపడుతున్నట్లు తెలుస్తోంది.మొన్నటి వరకు కూటమి ప్రభుత్వం పాత కేసులను తెరపైకి తెచ్చి వెంటాడింది అని వైసిపి ఆరోపించింది. కానీ ఇప్పుడు ఒక్కో నేత అరెస్టు తీరు చూస్తే మాత్రం భిన్నంగా ఉంది. కేసులు నమోదు కావడం వెనుక చూస్తుంటే వ్యక్తిగత వ్యవహార శైలి కనిపిస్తోంది. మాజీ మంత్రి అప్పలరాజు వ్యవహరించిన తీరుతో ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. తన కుమారుడు బైక్ రైటింగ్ కారణంగా ఓ మనిషి ప్రమాదానికి గురయ్యారు. కానీ అది తన కొడుకు మెడకు చుట్టుకోకుండా మరో వ్యక్తిని బలిపశువు చేయడానికి చూశారు. దానిని కూడా సక్రమంగా హ్యాండిల్ చేయలేకపోయారు. చివరకు ఆయన అరెస్టు కూడా జరిగిపోయింది. పార్టీకి డ్యామేజ్ మిగిల్చింది. తమ్మినేని సీతారాం గురించి అయితే చెప్పనవసరం లేదు. స్పీకర్ గా ఉంటూనే ఒక భూమి యజమాని బతికుండగానే ఆయన వారసుల పేరుతో నకిలీ ధ్రుపత్రాలు సృష్టించి.. తన కుమారుడి పేరుతో నాలుగు కోట్ల విలువైన భూమిని రాయించుకున్నారు.. సామాన్యులు సైతం దీనిని తప్పుపడుతున్నారు.తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ ఫ్యామిలీ కేసుల బారిన పడింది. జోగి రమేష్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు 11 మందిపై కోడలు మేఘన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదనపు కట్నం, గృహహింస, హత్యాయత్నం వంటి ఆరోపణలు చేస్తూ ఆ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. దీంతో జోగి రమేష్ ఫ్యామిలీ కేసుల బారిన పడింది. వీటిని రాజకీయ కక్ష్యలో చూపించే ప్రయత్నం జరుగుతోంది. కానీ ఇది వ్యక్తిగత కేసులు అన్నది ప్రజలకు తెలుసు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజా పోరాటాలు చెయ్యకపోగా ఇలా వ్యక్తిగత వైఖరితో పార్టీని డ్యామేజ్ చేస్తున్నారు అనేది సీనియర్ల అభిప్రాయం. అంతకుమించి జగన్ వారిని వెనుకేసుకు రావడం పై కూడా పార్టీలో భిన్న స్వరం వినిపిస్తోంది. ఇక తేల్చుకోవాల్సింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే.

## ఫ్లై ఓవర్ల కింద విద్యుద్ సబ్ స్టేషన్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఫ్లై ఓవర్స్ కింద ఉన్న ఖాళీ స్థలాలలో సబ్ స్టేషన్ నిర్మాణాలను చేపట్టనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఓ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. హైదరాబాద్ వీఎస్టీ స్టీల్ బ్రిడ్జ్ కింద ఏర్పాటు చేయనున్న సబ్ స్టేషన్ స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఛైర్మెన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫ్లై ఓవర్స్ స్ట్రక్చర్ కు ఎలాంటి హాని కలుగకుండా సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతామన్నారు. వీటి నిర్మాణాల వల్ల ఉన్న సబ్ స్టేషన్ లపై లోడ్ తగ్గడంతో పాటు , కొత్త కనెక్షన్ లకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నగరంలో ఐదు చోట్ల ఫ్లై ఓవర్ కింద స్థలాలను గుర్తించామని , త్వరలో అక్కడ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడతామని ఆయన వివరించారు.

## కుత్బుల్లాపూర్ లో చైన్ స్నాచింగ్

**మేడ్చల్** కుత్బుల్లాపూర్ లో చైన్ స్నాచింగ్ జరిగింది. స్నాచర్ ఒక వృద్ధురాలి మెడలో నుంచి మూడు తులాల చైన్ లాక్కెళ్లాడు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిగిలోని హెచ్ఏఎల్ కాలనీ లో చైన్ స్నాచింగ్ జరిగింది. ఇంటిముందు కూర్చున్న వృద్ధురాలు వెంకమ్మ(80) మెడలో నుండి 3తులాల గొలుసునుదుండగుడు లాక్కెళ్లాడు. కాలనీ వాసులు చైన్ స్నాచర్ ను వెంబడించి పట్టుకుని దేహశుద్ధి చేసారు. చైన్ స్నాచింగ్ చేసిన బైక్ ను వదిలి కాలనీవాసుల నుండి నిందితుడు తప్పించుకు పారిపోయాడు. ..

## దేశంలోనే స్కూళ్ల ఫీజుల్లో హై'డర్' బాద్

**హైద్రాబాద్ :** హైదరాబాద్‌లో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల మోత మోగుతోంది. ఎలాంటి నిబంధనలు లేకుండా పాఠశాలలు 40 శాతం నుంచి 100 శాతం వరకు ఫీజులను పెంచుతుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారు. ఫీజుల పెంపుపై దేశవ్యాప్తంగా అత్యధిక ఫిర్యాదులు హైదరాబాద్ నుంచే వస్తున్నట్లు తెలిపింది. గృహ రుణ ఈఎంఐలతో సమానంగా మారుతున్న స్కూల్ ఫీజుల వల్ల విద్య మధ్యతరగతికి భారంగా మారుతోందని, ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలు పెంచితేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని విద్యా నిపుణులు సూచిస్తున్నారు.ఒకప్పుడు విద్య అంటే జ్ఞాన దానం.. నేడు విద్య అంటే లాభసాటి వ్యాపారం. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు చదువును ఒక సేవగా కాకుండా.. లాభాలు తెచ్చిపెట్టే వ్యాపారంగా మార్చేశాయి. ఫీజుల మోత, డొనేషన్ల బాదుడు, పుస్తకాలు-యూనిఫాంల పేరుతో తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతూ అడ్డగోలుగా దోచుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజులు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో.. ఫీజులకి సంబంధించిన ఫిర్యాదులలో హైదరాబాద్ దేశంలోని అగ్రశ్రేణి నగరాలలో ఒకటిగా నిలిచింది. ఇతర మెట్రో నగరాలలో ఫీజుల పెరుగుదల సాధారణంగా 10 నుంచి 30 శాతం వరకు ఉండగా.. హైదరాబాద్‌లో మాత్రం ఎలాంటి నిబంధనలు లేకపోవడం వల్ల కొన్ని ప్రైవేటు స్కూళ్లు ఏకంగా 40 నుంచి 50 శాతం మేర, కొన్ని సందర్భాల్లో 100 శాతం వరకు ఫీజులను పెంచుతున్నాయని ఇండియన్ వెబ్ ఆఫ్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు అనుభా సహాయ్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని మెజారిటీ తల్లిదండ్రుల నుంచే తమకు అత్యధిక ఫిర్యాదులు అందుతున్నాయని, బెంగళూరు రెండో స్థానంలో ఉందని ఆమె తెలిపారు.చాలా కుటుంబాలకు పాఠశాల విద్య ఖర్చులు హోమ్ లోన్ ఈఎంఐలను తలపించేలా భారంగా మారుతున్నాయన్నారు. ఇటీవల కెనడా నుంచి నగరానికి తిరిగి వచ్చిన ఓ మహిళ మాట్లాడుతూ.. తన ఏడేళ్ల కూతురి స్కూల్ ఫీజు గురించి ఆశ్చర్యకర విషయాలు వెల్లడించారు. ట్రాన్స్‌పోర్టుతో కలుపుకొని ఏడాదికి రూ. 3 లక్షలకు పైగా చెల్లిస్తున్నట్లు తెలిపారు. తమ ఇంటి లోన్ ఈఎంఐ రూ. 40 వేలు ఉంటే, కూతురి స్కూల్ నెలకు ఫీజు రూ. 22 వేల వరకు ఉందని, 10 ఏళ్ల క్రితంతో పోలిస్తే ఫీజులు ఇంతరా పెరిగిపోవటం తనను ఆశ్చర్యపరిచిందని ఆమె వెల్లడించారు. ఫీజులు విపరీతంగా ఉండటం వల్లే తాము కేంబ్రిడ్జ్ సిలబస్ బదులుగా సీబీఎస్ఈని ఎంచుకోవాల్సి వచ్చిందని చెప్పారు.తమ పిల్లల ఫీజులను ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఒక్కసారిగా భారీగా పెంచేసిందని పేట్‌బషీరాబాద్‌కు చెందిన మరో మహిళ వాపోయారు. గతేడాది ప్రైమరీ చదువుతున్న ఇద్దరు పిల్లలకు వరుసగా రూ. 23 వేలు, రూ. 22 వేలు చెల్లిస్తే.. ఈ ఏడాది ఆ ఫీజులు రూ. 40 వేలు, రూ. 58 వేలకు పెంచినట్లు తెలిపారు. రసీదుల ఆధారంగా ఒకరి ఫీజు సుమారు 74 శాతం పెరిగితే.. మరో అబ్బాయికి ఏకంగా 164 శాతం పెరిగిందని దీనివల్ల తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు.ఈ రకమైన ధోరణి కారణంగా విద్య అప్పర్ మిడిల్ క్లాస్ మినహా ఇతరులకు అందని ద్రాక్షలా మారుతోందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, విద్యావేత్త ఆకునూరి మురళి ఆందోళన వ్యక్తం చేశారు. కొద్ది కుటుంబాలు తమ నెలవారీ ఆదాయంలో 50 శాతాన్ని స్కూల్ ఫీజులకే ఖర్చు చేస్తున్నాయని, మంచి ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే ఉద్దేశంతో గిగ్ కార్మికులు కూడా రెట్టింపు కష్టపడి సంపాదిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వాలు విద్యకు తక్కువ బడ్జెట్‌ను కేటాయిస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తే ప్రజలు ప్రైవేట్ స్కూళ్ల వైపు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ విద్యా కమిషన్ సూచనలు అమలవకపోవటం దురదృష్టకరమని అన్నారు.

# సర్ ప్రక్రియ పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలి

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోటె శ్రీశైలం**
**ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి**
**తహసిల్దార్ అయ్యప్పతో భేటీ అయిన కాంగ్రెస్ నేతలు**



**యాచారం, జులై 28 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు సర్ ప్రక్రియ అమలు నేపథ్యంలో గ్రామాల్లో ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోటె శ్రీశైలం ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారు అయ్యప్పతో భేటీ అయ్యి సర్ పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆ నాయకులు సర్ ప్రక్రియలో గ్రామాల్లో కొంతమంది ఓటర్లు ఇంకనూ గందరగోళానికి గురవుతున్నారని తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో అధికారులకు ఓటర్లకు నిర్దిష్టమైన దిశా నిర్దేశం చేయకపోవడంతో సర్ గడువు దగ్గర పడుతుండడంతో ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో సందేహాలకు లోనవుతున్నారని చెప్పారు. సర్ ప్రక్రియ వేగవంతంగా పారదర్శకంగా పూర్తి చేయడంతో పాటు ఓటర్లకు ఏ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడారు. ఓటర్లు గందరగోళానికి గురవకుండా ఉండేలా మరో మారు అధికారులందరికీ దిశా నిర్దేశం చేయనున్నట్లు చెప్పారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయప్రకాష్, సర్పంచ్ మారేడుపల్లి నరేందర్ రెడ్డి, మండల సూపర్వైజర్లు కోరే జగదీశ్ రావు, గొరిగే హరికిషన్, నాయిని శ్రీకాంత్,కాంగ్రెస్ నాయకులు కంబాలపల్లి రమేష్ పాల్గొన్నారు.

# టిమ్స్ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం: శ్రీగణేష్



**అల్వాల్, జూలై 28 ప్రజా జ్యోతి** అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న 1000 పడకల టిమ్స్ ఆసుపత్రి పనులను ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పురోగతిని అధికారులు, ఇంజినీర్లను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అల్వాల్‌తో పాటు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లావాసులకు అత్యాధునిక వైద్య సేవలు అందించే లక్ష్యంతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య మౌలిక సదుపాయాలు, రోగులకు అనుకూలమైన సౌకర్యాలు కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. టిమ్స్ ఆసుపత్రి ప్రారంభమైతే అల్వాల్ పరిసర ప్రాంతాలతో పాటు జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు నిర్మాణ పనుల పురోగతిని ఎమ్మెల్యేకు వివరించారు. పనులను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేసి త్వరలోనే ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# బోనాల వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

**ఆలయ కమిటీతో హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ చింత శంకరయ్య సమావేశం**



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 28(ప్రజాజ్యోతి)** బోనాల పండుగను పురస్కరించుకుని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్ఫర్మేషన్ కాలనీ పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ సభ్యులతో హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చింత శంకరయ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పాటు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. పండుగ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున ఆలయ పరిసరాల్లో క్రమశిక్షణ పాటించాలని, ఊరేగింపులు నిర్ణీత మార్గాల్లోనే నిర్వహించాలని సూచించారు. డీజేలు, బాణాసంచా వినియోగంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమిటీ సభ్యులకు సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల సహకారంతో బోనాల పండుగను విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి, ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఇన్‌స్పెక్టర్ చింత శంకరయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బూత్‌ల వారీగా ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష



**అల్వాల్, జూలై 28 ప్రజా జ్యోతి** బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు మాచబొల్లారం పాత 133వ డివిజన్‌తో పాటు కొత్త 190, 191 డివిజన్లలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల మాణిక్య రెడ్డి మంగళవారం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్‌ను సందర్శించి, బూత్‌ల వారీగా ఎన్యుమరేషన్ ప్రక్రియ పురోగతి, సమర్పించిన ఫారాల సంఖ్య, పెండింగ్ దరఖాస్తులు, ఇప్పటివరకు నమోదైన వివరాలను బీఎల్ఓ ఇన్‌చార్జిలు, బీజేపీ బీఎల్ఏల ద్వారా తెలుసుకున్నారు. ప్రతి బూత్‌కు సంబంధించిన తాజా స్థితిగతులను సమీక్షిస్తూ అవసరమైన సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడంతో పాటు ఎవరూ ఈ ప్రక్రియకు దూరం కాకుండా బూత్ స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చింతల మాణిక్య రెడ్డి సూచించారు. ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత బృందాలకు సూచించారు. ఈ తనిఖీల్లో డివిజన్ అధ్యక్షుడు అజయ్ రెడ్డి, వినయ్ శంకర్, శ్రీనివాస్ వర్మ, పద్మిని, కార్తీక్ రెడ్డి, ప్రదీప్, ఉషా, అజిత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఎల్ఓ ఇన్‌చార్జిలు, బీజేపీ బీఎల్ఏలు హాజరై ప్రతి బూత్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, ప్రస్తుత పురోగతిని చింతల మాణిక్య రెడ్డికి వివరించారు.

# దెబ్బతిన్న క్యాచ్‌పిట్లకు తక్షణ మరమ్మతులు



**అల్వాల్, జూలై 28 జెట్ న్యూస్** అల్వాల్ మల్కాజ్గిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో యాప్రాల్ సెక్షన్ ఎంఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి కౌకూర్‌లోని రెడ్డి బస్తీ, కౌకూర్ బస్ స్టాప్ సమీపం, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ పంప్ హౌస్ పరిసర ప్రాంతాల్లో దెబ్బతిన్న క్యాచ్‌పిట్లు, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశీలన సందర్భంగా పలు క్యాచ్‌పిట్లు దెబ్బతిని ప్రజలు, వాహనదారులకు ప్రమాదకరంగా మారినట్లు గుర్తించారు. ముఖ్యంగా హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ పంప్ హౌస్ సమీపంలోని ఓపెన్ క్యాచ్‌పిట్‌లో ఇటీవల ఓ కారు చిక్కుకుపోయిన ఘటన పరిస్థితి తీవ్రతకు నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున నిరంతర ఫాలోఅప్‌తో అధికారులు సమస్యను అత్యవసరంగా పరిగణించి, దెబ్బతిన్న క్యాచ్‌పిట్ల మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తుడిమెళ్ల మల్లికార్జున మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మార్గదర్శకత్వంలో నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వర్షాకాలంలో క్యాచ్‌పిట్లు నీటితో నిండిపోయి కనిపించకుండా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరమ్మత్తు పనులు పూర్తయ్యే వరకు ప్రమాద ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో యాప్రాల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివరాజ్, ఎన్ను వెంకట్ రెడ్డి, సంబంధిత కాంట్రాక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అవసరమైతే ఈ వార్తను ఈనాడు, సాక్షి, లేదా ఆంధ్రజ్యోతి పత్రికా శైలిలో కూడా రూపొందించగలను.

# గడువు సమీపంలో.. ఓటర్లు అప్రమత్తం కావాలి!

**ఆగస్టు 3తో ఎస్ఐఆర్ ప్రత్యేక సవరణ ప్రక్రియ ముగింపు**
**శనివారంలోగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించాలి**
**మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి విజ్ఞప్తి**



**చేవెళ్ల జూలై 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం తుది దశకు చేరుకుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 3, 2026తో ప్రత్యేక సవరణ ప్రక్రియ ముగియనున్న నేపథ్యంలో పట్టణ ఓటర్లు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా ఈ శనివారం (ఆగస్టు 1)లోగానే తమ ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాలను సంబంధిత బీఎల్‌వోలకు తప్పనిసరిగా సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి విజ్ఞప్తి చేశారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా గడువులోగా ఫారాలు సమర్పించాలని ఆయన సూచించారు. ఎన్యుమరేషన్ ఫారం సమర్పించని పక్షంలో ఓటరు ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన సందేహాలు ఉన్నవారు హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి అవసరమైన వివరాలు తెలుసుకుని ఎలాంటి పొరపాట్లు లేకుండా ఫారాలను సమర్పించాలని సూచించారు.

# ఏఐ సాఫ్ట్‌వేర్ సప్లై చైన్ ప్రమాదాలపై అవగాహన




**హైదరాబాద్, జూలై 28 (ప్రజా జ్యోతి) :** ఏఐ ద్వారా నమ్మకమైన సాఫ్ట్‌వేర్‌లా కనిపించే హానికర ప్యాకేజీలను ఉపయోగించి హ్యాకర్లు నేరుగా డెవలపర్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని సోనాటైప్ టెక్నాలజీ సీనియర్ డైరెక్టర్, ఇండియా కంట్రీ హెడ్ అభిషేక్ చౌహాన్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫారెస్టర్ వైస్ ప్రెసిడెంట్, ప్రిన్సిపల్ అనలిస్ట్ అశుతోష్ శర్మ తోకలసి ఆయన మాట్లాడుతూ ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ సప్లై చైన్ భద్రతా ప్రమాదాలపై సోనాటైప్, ఫారెస్టర్ సంయుక్తంగా నిర్వహించిన గురు ఫోరమ్‌లో నిపుణులు చర్చించారని పేర్కొన్నారు. ఈ పరిశోధనలో లక్ష్యంగా చేసుకునే హానికర సాఫ్ట్‌వేర్ ప్యాకేజీల దాడులు గణనీయంగా పెరిగాయని, భారతీయ సంస్థలు సాఫ్ట్‌వేర్ అభివృద్ధి ప్రారంభ దశ నుంచే భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఏఐ వినియోగాన్ని తగ్గించడం కాకుండా సాఫ్ట్‌వేర్ సప్లై చైన్ భద్రతను బలోపేతం చేయడం అవసరమన్నారు. ఏఐతో పాటు భద్రతా విధానాలు కూడా మారాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# ఆషాడ బోనాల జాతర సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్న

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కుత్బుల్లాపూర్ జూన్ 28 ప్రజా జ్యోతి** కుత్బుల్లాపూర్ ఎస్ ఎం, న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ మామిండ్ల సందీప్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి లోని ఏఎంఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఆషాడ మాస బోనాల జాతర సాంస్కృతిక ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న... బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, నర్సింగ్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ

**నూతన సీఐ నరేందర్ రెడ్డిని కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు**



**చేవెళ్ల జూలై 28(ప్రజా జ్యోతి):** ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని చేవెళ్ల నూతన సీఐ నరేందర్ రెడ్డి అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంగళవారం సిఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పోలీసులకు ప్రజలు సహకరిస్తే సమాజంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని సీఐ పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి సమస్యపై వెంటనే స్పందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బేగారి ప్రభాకర్, జిల్లా కోశాధికారి ఎంజాల వినోద్ కుమార్, చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లేపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కావలి గణేష్, కావలి లక్ష్మీనారాయణ, మహమ్మద్ షరీఫ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# క్యాషినో అడుతాడు కస్టమర్ల కోసం బాటిళ్లను తీసుక వస్తాడు: డబుల్ ధమాకా!

**కిరణా వ్యాపారి లిక్కర్ దందాను బయట పెట్టిన ఎస్టీఎఫ్ టీమ్‌లు**

**రూ. 2 లక్షల విలువ చేసే 98 మద్యం బాటిళ్ల పట్టివేత.. వాహనం సీజ్.**



**శేరిలింగంపల్లి,జూలై 28 (ప్రజాజ్యోతి):** కిరణా వ్యాపారం చేస్తు ఉంటాడు వీకేండ్ పేరుతో విమానంలో గోవాకు విమానంలో వెలుతాలు. క్యాషినో అడుతూ కాలం గడడుపుతారు.. తిరుగు ప్రయణంలో గోవా నుంచి మద్యం బాటిళ్లను కొనుగోలలు చేసి విమానంలో తీసుక వస్తారు.తీసుక వచ్చిన మద్యం పాటిల్లను కిరాణ దుకాణ కస్టమర్ల,ఫంక్షన్లు చేసుకునే వారికి అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్న నాన్ డ్యూటి పెయిడ్ ముఠా సభ్యుల వద్ద 42 మద్యం బాటిళ్లను ఎక్సైజ్ ఎస్టీఎఫ్ ఏఅండ్ బీ టీమ్ పక్కా సమాచారంతో సీఐలు సిబ్బంది పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఇబ్రహింపట్నానికి చెందిన కుంటిమల్లి శ్రీనివాస్,ఇదే ప్రాంతానికి చెందిన పీవివిఎస్ రామకృష్ణలు తరుచు వీకెండ్‌లో గోవాకు విమానంలో వెలుతారు. క్యాషినో అడిన అంతరం తిరుగు ప్రయాణంలో గోవా నుంచి మద్యం బాటిళ్లను తీసుకొని వచ్చి అమ్మకాలు సాగించి సొమ్ము చేసు కుంటున్నారు.మంగళవారం తెల్లవారు జామున ఎయిర్ పోర్టు సమీపంలో పహడ్ షరీఫ్ వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టారు.ఇద్దరు నిందితుల వద్ద కారులో 42 మద్యం బాటిళ్లతోపాటు మిగిలిన వాహనాల్లో 56 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.42 బాటిళ్లను తీసుక వచ్చిన కారును సీజ్ చేశారు.మద్యం బాటిళ్లను,కారును శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్టీఎఫ్ టీమ్ లీడర్లు విష్ణుమూర్తి,ఫయాజోద్దీన్ తెలిపారు.ఈ వాహన తనిఖీల్లో ఎస్టీఎఫ్ ఏ అండ్ బి టీమ్‌ల సీఐలు ఎంపీఆర్ చంద్రశేఖర్, బిక్షారెడ్డి, ఎస్సైలు సాయి కిరణ్ రెడ్డి, భరత్, బాలరాజు సిబ్బంది పాల్గొన్నారు.పట్టుకున్న మద్యం విలువ రూ.రెండు లక్షలుగా ఉంటుందని ఎక్సైజ్ పోలీసులు అంచనా వేశారు.

# నందిగామ నూతన ఇన్స్పెక్టర్ వీరబాబును సన్మానించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవ పేట రవీందర్ గౌడ్.



**నందిగామ జులై 28 ( ప్రజా జ్యోతి).** నందిగామ నూతన ఇన్స్పెక్టర్ వీరబాబును మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణలో, ప్రజలు అందరూ పోలీసులకు సహకరించాలని అన్నారు ప్రజలకు, సాయం సహకారం ఎంతో అవసరమని అన్నారు.

# ఒకేసారి ఐదు ఉద్యోగాలు సాధించిన యువకుడికి సన్మానం

**యువత అంజన్ కుమార్ ని ఆదర్శంగా తీసుకోవాలి**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం జూలై 28 ప్రజాజ్యోతి:**ఒకేసారి ఐదు ఉద్యోగాలు సాధించిన ఆరుట్ల గ్రామస్తుడు చిందం అంజన్ కుమార్ ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన చిందం సుగుణమ్మ కృష్ణయ్యల కుమారుడు అంజన్ కుమార్ ఒకేసారి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా మంగళవారం వారం రోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఆ యువకుడిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేద కుటుంబంలో జన్మించిన అంజన్ కుమార్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని తెలంగాణ గ్రామీణ బ్యాంకు క్లర్క్, హైకోర్టు ఫీల్డ్ అసిస్టెంట్, రెండు రైల్వే ఎన్టిపిసి ఉద్యోగాలు, టీజిఎస్ ఆర్టిసి సూపరిండెంట్ ఇలా ఒకేసారి ఐదు ప్రభుత్వ కొలువులు సాధించడం గర్వకారణం అని అన్నారు నేటి యువత అంజన్ కుమార్ ని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలని అన్నారు చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో నడుస్తూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య మార సురేష్ వస్పరి కుమార్ ఎండి అశ్రఫ్ కోరె పాండు తదితరులు పాల్గొన్నారు.

# పట్నం కుటుంబానికి మాజీ మంత్రుల పరామర్శ

**రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు**



**చేవెళ్ల జూలై 28(ప్రజా జ్యోతి):** మాతృవియోగంతో ఉన్న మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు పరామర్శించారు. షాబాద్‌లోని మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి నివాసానికి చేరుకున్న వారు రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌లు పట్నం మహేందర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, పట్నం అవినాష్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు సునీతారెడ్డి, నీరజారెడ్డి, సృతి రెడ్డి, పుల్ల నర్మదారెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. గత వారం నిమ్స్ ఆస్పత్రిలో రుక్కమ్మను పరామర్శించినప్పుడు ఆమె ఎంతో ఉత్సాహంగా మాట్లాడారని గుర్తు చేసుకున్నారు. రుక్కమ్మ మృతి తీవ్ర విషాదకరమని, ఆమె ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మహేష్‌రెడ్డి, ధర్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందు, డీసీసీబీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కొలన్ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీలు మహిపాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐని కలిసిన బీఆర్ఎస్వీ నాయకులు



**చేవెళ్ల జూలై 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నరేందర్‌రెడ్డిని మంగళవారం బీఆర్ఎస్వీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా హరితసేన చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పూలపల్లి పృథ్వీరాజ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల భద్రత, నేరాల నియంత్రణకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, సమస్యల పరిష్కారంలో పోలీసులకు సమాచారం అందిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్, భాస్కర్, రవి, ఇమ్రాన్, తేజతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తక్కువ కాలపరిమితి నీటి వినియోగం ఉన్న పంటలు వేసుకోవాలి

**రైతులు ఎల్ నినో కారణంగా అప్రమత్తంగా ఉండాలి**

**ఉప్పరిగూడ గ్రామ సర్పంచ్ శ్రీవేణి**

**మండల వ్యవసాయ అధికారి విద్యాదరి**




**ఇబ్రహీంపట్నం జిల్లా 28 ప్రజాజ్యోతి:** రైతులు ఎల్ నినో కారణంగా అప్రమత్తంగా ఉండాలని తక్కువ కాలపరిమితి తక్కువ నీటి వినియోగం ఉన్న పంటలు వేసుకోవాలి గ్రామ సర్పంచ్, మండల వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం, ఉప్పరిగూడ రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళ, రైతు నేస్తంలో పాల్గొన్న ఉప్పరిగూడ గ్రామ సర్పంచ్ శ్రీవేణి, మండలం వ్యవసాయ అధికారి విద్యాదరి, రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులకు ఎల్ నినో ప్రభావాన్ని ఎదురుకొనే చర్యలలో భాగంగా, తక్కువ కాలపరిమితి, తక్కువ నీటి వినియోగం ఉన్న పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. ఎక్కువ నీటి వినియోగం ఉన్న పంటలకు బదులుగా తక్కువ నీటి వినియోగంతో వచ్చే మంటలు పెసర, ఉలవ, స్వల్ప కాలిక కంది, నువ్వులు, పశుగ్రాస పంటలు పండించాలని వారు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా జలసిరిలో భాగంగా అవకాశం కల్పిస్తున్న పంట కుంట/ఫారం పాండ్, బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న, కప్పాపహాడ్ గ్రామ రైతు జడల యాదగిరి రెడ్డిని సన్మానించడం జరిగిందన్నారు. వారు వరికి బదులు ఆయిల్ పామ్, కూరగాయల సాగు, సేంద్రీయ, డ్రిప్పు పద్ధతులు పాటిస్తూ మండల రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో అందరి సహకారం అవసరం

**ఆగస్టు 3లోగా పెండింగ్ ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలి**

**కొత్తూర్ తహసిల్దార్ ముంతాజ్ బేగం**



**కొత్తూర్ జులై 28 (ప్రజా జ్యోతి)** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కొత్తూర్ తహసిల్దార్ ముంతాజ్ బేగం కోరారు.కొత్తూర్ లో నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను ఆమె వెల్లడించారు.కొత్తూర్ పరిధిలో ఓటర్లకు సంబంధించిన ప్రక్రియ ప్రస్తుతం పెండింగ్‌లో ఉందని, ఆయా ఓటర్ల మ్యాపింగ్ పూర్తయ్యేలా రాజకీయ పార్టీల నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు సహకరించాలని తహసీల్దార్ సూచించారు. ఈ ప్రక్రియను ఆగస్టు 3వ తేదీలోగా పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాజకీయ పార్టీల నుంచి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,వీరమొని దేవేందర్ ముదిరాజ్,కర్రోల్ల సురేందర్, చిల్కామారి నరసింహ,శివ చారి, తీగపూర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పంపుల నర్సింహా గౌడ్ పితృవియోగం

**పరామర్శించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.**



**కొత్తూర్ జులై 28 (ప్రజా జ్యోతి)** కొడిచెర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పంపుల నరసింహ గౌడ్ తండ్రిగారు మంగళవారం మరణించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత తప్పనిసరిగా ఉండాలి

**సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్**

**జీవో 641 వెంటనే రద్దు చేయాలి**

**జలసిరి గ్రామసభలో తీర్మానం చేసిన పాలకవర్గం**



**కొత్తూర్ జులై 28 (ప్రజా జ్యోతి)** ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత తప్పనిసరిగా ఉండాలని సిద్ధాపూర్ సర్పంచ్ బాసు నాయక్ అన్నారు.మంగళవారం కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ బాసు నాయక్ ఆధ్వర్యంలో 'జలసిరి' ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ జీవో 641 వెంటనే రద్దు చేయాలని పాలకవర్గంతో కలిసి గ్రామ సభలో తీర్మానం చేశారు.గ్రామంలో ప్రతి చేనులో ఫాంపాండ్,ప్రతి ఇంటికి మ్యాజిక్ సో ఫీట్లు, బోర్వెల్ రీఛార్జ్ వ్యవస్థ ఏర్పాటుతో భూగర్భ జలాలను పెంపొందించి నీటి కొరతను అధికమించాలని గ్రామస్తులకు అవగాహన ఆయన కల్పించారు.వర్షపు నీటిని వృధా కాకుండా భూమిలోకి ఇంకించే చర్యలను ప్రతి ఒక్కరూ చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూతు లెవెల్ ఎస్ఐఆర్ సమావేశం...



**శంకర్ పల్లి జులై 28(ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ పార్టీ బూతుల వారీగా ప్రతి బూతులో సకాలంలో పూర్తి చేయాలనీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు శంకర్ పల్లి మనీ గార్డెన్లో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది... ముఖ్య అతిధిగా మొయినాబాద్ మాజీ జడ్పిటిసి కాలే శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు శంకర్ పల్లి లో మండల్, మున్సిపల్ లో 68 బూతులు 45 మండలం లో 23మున్సిపల్ లో మొత్తం బూతులు మున్సిపల్ లో 95శాతం కాగా గ్రామాలలో 90శాతం పూర్యాయ్యిందిదాని అంతప్పా గూడెం, అలంకాని గూడెం లో ఎస్ఐఆర్ పూర్తిస్థాయిలో పూర్తయిందని మండల మున్సిపల్ బూతుల్లో కూడా నాయకులు బూత్ సభ్యులు కలసి సకాలంలో పూర్తిగా నివేదిక ఇవ్వాలని మండలం లో తొమ్మిది బూతులు వెనుకబడా వాటిని ఇంచార్జి లు వెంబడుండి నాయకులు అధికారులు సమయవాయంతో పనిచేసి పూర్తిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సాతా ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ ఆనంద్,మున్సిపల్ అధ్యక్షుడు చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,సర్పంచులు బీరయ్య, శ్రీనివాస్,అజీజ్, మాజీ సర్పంచ్ గోపులారం శ్రీనివాస్, నాయకులు గోపాల్, పార్ట్స్ బాలకృష్ణ, దశరథ్,శీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ హెపటైటిస్ డే అవగాహన కార్యక్రమం

## తాడిబోయిన రామస్వామి




**శేరిలింగంపల్లి,జూలై 28 (ప్రజాజ్యోతి):** హుడా ట్రేడ్ సెంటర్ సీనియర్ సిటిజన్స్ భవనము నందు కిమ్స్ హాస్పిటల్,కొండాపూర్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ హెపటైటిస్ డే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం విజయ్ కుమార్ (మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, హెపటాలజిస్ట్) విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ... హెపటైటిస్ అనేది కాలేయ వాపుకు సంబంధించిన వ్యాధి.ఈ వ్యాధి రావడానికి రెండు కారణాలు.ఒకటి వైరస్ వలన, రెండవది మన జీవనశైలి వలన. ఐదు రకాల వైరస్ ల వలన ఈ వ్యాధి సంక్రమిస్తుంది. అవి ఏ, బి, సి, డి, ఏ, ఇ. ఈ వ్యాధి బారిని పడి లక్షలాది మంది అనారోగ్యానికి గురై ఆరోగ్య నష్టంతో పాటు ఆర్థిక నష్టము కూడా జరుగుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు వ్యాధి నివారణ చర్యలకై ప్రతి సంవత్సరం జూలై 28న ఒక నినాదంతో ఈ వ్యాధి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం హెపటైటిస్ – దీన్ని అధిగమిద్దాం.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం వ్యాధి పట్ల అవగాహన పెంచడం, వ్యాధి నిర్ధారణ పరీక్షలను ప్రోత్సహించడం మరియు 2030 నాటికి వైరల్ హెపటైటిస్ ను ప్రజారోగ్య ముప్పుగా నిర్మూలించే ప్రపంచ వ్యాప్త ప్రయత్నాలను వేగవంతం చేయడమే అని అన్నారు.మాదకద్రవ్యాలను తీసుకోవడం, కొవ్వు అధికంగా కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం, విషపూరిత రసాయనాల మిశ్రమంతో కూడిన తినుబండారాలు తీసుకోవడం వలన, కల్తీ వంటనూనెల వలన మొదలగునవి ఈ వ్యాధి రావడానికి కారణాలవుతున్నాయి. ఆరోగ్యమే మహా భాగ్యము కనుక ప్రతి ఒక్కరూ నిత్యము వ్యాయామం, నడక, యోగా, ధ్యానం, తాజా ఆకుకూరల వినియోగం,సీజనల్ ఫ్రూట్స్ తినడం, పీచు పదార్థాలు ఎక్కువగా కలిగిన ఆహారము తీసుకోవడం, తృణధాన్యాలను ఎక్కువగా వాడటం, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకోవడం, అనైతిక లైంగిక కార్యక్రమాలకు దూరంగా ఉండటం లాంటి చర్యల ద్వారా మన జీవనశైలిని క్రమశిక్షణా బద్ధంగా మార్చుకో గలిగితే ఈ హెపటైటిస్ వ్యాధి కాకుండ ఉంటుంది.హెపటైటిస్ వైరస్ను కనుగొని, నివారణకై టీకాను అభివృద్ధి చేసిన నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ బరూచ్ బ్లంబర్గ్ పుట్టిన రోజు.కావున ఆయన గౌరవార్థం ఈరోజునే ఈ వ్యాధి అవగాహన కార్యక్రమాం నిర్వహించుకుంటున్నాము అని తెలిపారు.లివర్ రక్తాన్ని వడపోస్తుంది, పోషకాలను జీర్ణం చేస్తుంది అంటువ్యాధులపై పోరాడుతుంది ఆరోగ్యకరమైన లివర్ లో కొవ్వు తక్కువగా ఉంటది లేదా అసలుఉండదు.ఆరోగ్యకరమైన లివర్ నునుపైన,మృదువైన ఎరుపు గోధుమరంగు లో ఉండే అవయయము అని అన్నారు.ఫ్యాటీ లివర్ కొవ్వు బిందువులతో నిండిపోయి,వాపుతో ఉంటుంది.ఇది వాపుకణ నష్టం,మచ్చలు ఏర్పడటానికి కారణం అవుతుంది అని తెలిపారు. ఆరోగ్యకరమైన లివర్ ఉండాలంటే చక్కెర తో కూడిన ఆహారపదార్థాలు,రసాయనాలు, తెల్లరొట్టె,ప్రాసెస్ చేసిన స్నాక్స్ వేయించిన ఆహారపదార్థాలు తినకుండా ఉండి లివర్ ని కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ నాయకులు జయంత్ కుమార్,నరసింహారావు,వేణుమోహన్ ,జి వి.రావు,చంద్రశేఖర్,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి,జీ వి రావు,జాకీర్ హుస్సేన్,వెంకట్ బంగారు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఎస్ఐఆర్ పై సమీక్ష సమావేశం

**అర్హులైన ప్రతి ఓటరు కచ్చితంగా ఓటరు జాబితాలో ఉండాలి**

**తలకొండపల్లి తహసిల్దార్ కే.రమేష్ కుమార్**



**తలకొండపల్లి,జూలై 27 (ప్రజాజ్యోతి)**దరంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సూచనల మేరకు తలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ కు సంబంధించి అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇప్పటివరకు పూర్తయిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించిన వివరాలను అన్ని పార్టీల నాయకులకు తహసీల్దార్ అందజేశారు.ఇంకా లెక్కింపు పత్రం అందజేయని ఓటర్ల వివరాలను బూత్ స్థాయి అధికారులు బిఎల్ఓలకు చేరవేయడంలో పార్టీ నాయకులు సహకరించాలని తహసీల్దార్ కోరారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ....అర్హుడైన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.మండలంలో ఇప్పటివరకు 87 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని వారు అన్నారు.అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండే విధంగా వదిలిపోకుండా చూసేందుకు అందరూ కలిసి పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐ శ్రావణ్ కుమార్,నాయకులు ఆవంచ నరసింహారెడ్డి,వెంకటాపూర్ సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డి,సొల్లు సుధాకర్,రాఘవేందర్ గౌడ్,రేణు రెడ్డి,బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీపీ సుమతి





**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 28(ప్రజాజ్యోతి)** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి మంగళవారం వనస్థలిపురం ఏసీపీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాల రికార్డులు, ఫైళ్లను పరిశీలించి, పెండింగ్ కేసుల స్థితి, పరిపాలనా వ్యవహారాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశమై ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించాలని సూచించారు.విధుల నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని ఆదేశించారు. వనస్థలిపురం హయత్ నగర్ అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులు వివరాలు సిబ్బంది పనితీరుతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి సుమతి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ లా అండ్ ఆర్డర్ తదితర అంశాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు దొంగతనాలకు పాల్పడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమం అనంతరం ఏసీపీ కార్యాలయ ఆవరణలో సీపీ సుమతి మొక్కలు నాటి,వాటికి నీరు పోశారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ,ప్రతి పోలీస్ కార్యాలయంలో హరితవాతావరణం నెలకొల్పేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ డీసీపీ అనురాధ, అడిషనల్ డీసీపీ రామేశ్వర్, వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, వనస్థలిపురం ఇన్స్పెక్టర్ రవిబాబు, హయత్ నగర్ ఇన్స్పెక్టర్ శంకరయ్య, అబ్దుల్లాపూర్మెట్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, వనస్థలిపురం డిఐ రాజేష్,హయత్ నగర్ డిఐ సంతోష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ లో యువతి అదృశ్యం.. ఆచూకీ కోసం లుకౌట్ నోటీసు



**అల్వాల్, జూలై 28 ప్రజా జ్యోతి** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 25 ఏళ్ల వివాహిత అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు యువతి ఆచూకీ కోసం లుకౌట్ నోటీసు జారీ చేసి, ప్రజల సహకారం కోరారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లోతుకుంట, ఇందిరానగర్ కాలనీ, ఇంటి నంబర్ 1-24-303లో నివాసముంటున్న బి. వెంకటేశ్వర్లు భార్య శ్యామల (25) ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె తన మొబైల్ ఫోన్‌ను ఇంట్లోనే వదిలి, వ్యక్తిగత దుస్తులు, సామగ్రిని మాత్రమే వెంట తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు.కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పరిచయస్తులు తెలిసిన ప్రాంతాల్లో విస్తృతంగా గాలించినప్పటికీ శ్యామల ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె భర్త బి. వెంకటేశ్వర్లు అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు క్రైమ్ నంబర్ 662/2026 కింద మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, గతంలో కూడా శ్యామల ఇదే విధంగా ఇంటి నుంచి వెళ్లిపోగా, అప్పట్లో నంద్యాల పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. అదృశ్యమైన శ్యామల సుమారు 5 అడుగుల ఎత్తు, మధ్యస్థ శరీరాకృతి, తెలుపు వర్ణం, నల్లని జుట్టు, నల్లని కళ్లు, అండాకార ముఖం కలిగి ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు.శ్యామల ఆచూకీ తెలిసిన వారు వెంటనే అల్వాల్ పోలీస్ స్టేషన్‌ను లేదా ఎస్ఐ దేవేందర్ (8712554138)ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అలాగే 8712663259, 8712554140 నంబర్లకు సమాచారం అందించినా తక్షణ చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.అవసరమైతే ఇదే కథనాన్ని ఈనాడు, సాక్షి లేదా ఆంధ్రజ్యోతి శైలిలో కూడా మార్చి అందించగలను.

# బంధువుల ఇంటికి వచ్చి వ్యక్తి అదృశ్యం



**తలకొండపల్లి,జూలై 27 (ప్రజాజ్యోతి)** బంధువుల ఇంటికి వచ్చి వ్యక్తి అదృశ్యమైన సంఘటన తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.రంగారెడ్డి జిల్లా,బాలాపూర్ మండల పరిధిలోని ప్రశాంతి నగర్‌కు చెందిన మల్లెకేడి సతీష్ (36) గత శుక్రవారం బంధువుల ఇంటికి వచ్చి అదృశ్యమయ్యారు.కుటుంబంతో కలిసి వచ్చిన సతీష్ శుక్రవారం రాత్రి గట్టుఇప్పలపల్లిలో ఉన్నారు.శనివారం ఉదయానికి కుటుంబ సభ్యులు చూసేవరకు సతీష్ కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు.వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.గత కొద్ది రోజులుగా ఆయనకు మానసిక అస్వస్థత ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్ఐ కె.శేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.సతీష్ ఆచూకీ తెలిసిన వారు తలకొండపల్లి పీఎస్: 87126 63341 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వరకట్న వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు

**భర్త, అత్తమామలు, బంధువులపై చర్యలు తీసుకోవాలి**

**చేవెళ్ల జూలై 28(ప్రజా జ్యోతి):** అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని ఆరోపిస్తూ ఓ మహిళ తన భర్త, అత్తమామలు, బంధువులపై పోలీసులను ఆశ్రయించింది. చేవెళ్ల మండలం కందవాడ గ్రామానికి చెందిన గౌండ్ల సుష్మిత (30) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.ఫిర్యాదు వివరాల ప్రకారం.. సుష్మితకు 2022 డిసెంబర్ 8న శ్రీనివాస్‌గౌడ్‌తో వివాహం జరిగింది. వివాహ సమయంలో తన తల్లిదండ్రులు 20 తులాల బంగారం, రూ.3 లక్షల నగదు, రూ.లక్ష విలువైన గృహోపకరణాలను కట్నంగా ఇచ్చారని ఆమె పేర్కొంది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొంతకాలం తర్వాత భర్త శ్రీనివాస్‌గౌడ్, అతడి తల్లిదండ్రులు దశరథగౌడ్, నర్సమ్మ, ఆడపడుచులు సురేఖ, రామాదేవి, ఉమాదేవి, మరిది శంకర్ తనను అదనపు కట్నం కోసం వేధించారని ఫిర్యాదులో తెలిపింది. తనపై అనుమానాలు వ్యక్తం చేస్తూ మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించింది. చిన్నచిన్న విషయాలకే గొడవలు పెట్టుకుని తనను పుట్టింటికి పంపించేవారని, రెండో కుమార్తె జన్మించిన తర్వాత వేధింపులు మరింత ఎక్కువయ్యాయని పేర్కొంది. అదనపు కట్నం తీసుకురావాలని ఒత్తిడి చేస్తూ ఇంటి నుంచి వెళ్లిపోవాలని బెదిరించారని తెలిపింది. ఈ నెల 10న తనను, పిల్లలను ఇంట్లో ఉంచి తాళం వేశారని, అనంతరం తల్లిదండ్రులు భరోసా కేంద్రం సహాయంతో తమను బయటకు తీసుకొచ్చారని ఫిర్యాదులో పేర్కొంది. కుటుంబ పెద్దలు, పోలీసులు సీడబ్ల్యూఈడీ (కుటుంబ కౌన్సెలింగ్) విభాగం ద్వారా పలుమార్లు కౌన్సెలింగ్ నిర్వహించినా భర్త కుటుంబ సభ్యుల వైఖరిలో మార్పు రాలేదని తెలిపింది. దీంతో తనకు న్యాయం చేయాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదు మేరకు పోలీసులు వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

# డ్రగ్స్ నిర్మూలన విద్యార్థులతోనే సాధ్యం

**యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో అవగాహన**



హైదరాబాద్ ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ ఉంటేనే చెడు అలవాట్లకు దూరమై ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఉప్పల్ ఏసీపీ వెంకట్రాం రెడ్డి అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ మరియు తెలంగాణ ఈగల్ పోలీస్ ఆధ్వర్యంలో రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ అనేది కుటుంబాలను నాశనం చేసే ఒక మహమ్మారి అని దానిని అదిలోనే తుంచి వేయాలన్నారు. డ్రగ్స్ లేని సమాజం విద్యార్థులతోనే సాధ్యమని, మీ చుట్టు ప్రక్కల కాని, మీ ప్రాంతంలో కాని డ్రగ్స్ వాడినట్లు అనుమానం వస్తే 1908 నంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఉప్పల్ సిఐ రామలింగారెడ్డి మాట్లాడుతూ మీరు ఒక గొప్ప ఆశయం పెట్టుకొని ముందుకు పోవాలని, డ్రగ్స్, ర్యాగింగ్ కు బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ డ్రగ్-ఫ్రీ తెలంగాణ, డ్రగ్-ఫ్రీ భారత్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం సాయి కిరణ్, విక్రమ్, కొన్నె దేవేందర్, వంశీకృష్ణ, రియాజ్, కోమటి రమేష్ బాబు, ప్రిన్సిపాల్ మల్లికార్జున్, లెక్చరర్స్ మమత తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగును తగ్గించి ఆరుతడి పంటలు వేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి రవినాథ్**

**ఎల్నినో పరిస్థితులు, జలసిరి పథకంపై గ్రామసభ**

**సర్పంచ్ అరవింద్ నాయక్ ఆధ్వర్యంలో సభ**

**రైతులు జలసిరి పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి**

**డ్రిప్ స్ప్రింక్లర్ల కోసం సబ్సిడీని వినియోగించుకోవాలి**




**యాచారం, జులై 28 (ప్రజాజ్యోతి):** ఎల్ నినో పరిస్థితుల ప్రభావం వల్ల రైతులంతా వరి తగ్గించి ఆరుతడి కూరగాయల పంటలు వేసుకోవాలని, జలసిరి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ చెప్పారు. మంతన్ గౌరెల్లిలో సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ ఆధ్వర్యంలో ఎల్ నినో, జలసిరి పథకంపై గ్రామసభ నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో సాగులో ఎక్కువ నీరు అవసరమైన వరి పంటలను తగ్గించుకొని ఆరుతడి పంటలు కందులు, పెసర్లు, మినిములు, సజ్జలు, నువ్వులు, కూరగాయలు ఇతర అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రోత్సాహం అందిస్తోందని చెప్పారు. జలసిరిలో భాగంగా ఇంకుడు గుంతలతో నీటి సంరక్షణ పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. రైతులు ఫాం ఫండ్ ల నిర్మాణాల కొరకు ప్రభుత్వ ఉచిత సబ్సిడీని వినియోగించుకోవాలని సూచించారు. కూరగాయలు సాగు చేసే రైతులు డ్రిప్ స్ప్రింక్లర్ల కోసం సబ్సిడీలు వినియోగించుకోవాలన్నారు.

రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహా సూచనలు పాటించి, తగిన పంటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్‌పై ఇంటింటి ప్రచారం



**అల్వాల్, జూలై 28 ప్రజా జ్యోతి** ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సంపత్ చిత్తారి కాలనీ, మంగలి చెల్క ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబం ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించిందా లేదా అనే విషయాన్ని తెలుసుకుంటూ, ఇంకా సమర్పించని వారు వీలైనంత త్వరగా సంబంధిత అధికారులకు ఫారాలను అందజేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి కుటుంబం ఈ ప్రక్రియలో తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని, వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని కోరారు. అలాగే ప్రజలకు ఎదురవుతున్న సందేహాలను నివృత్తి చేస్తూ, ఎన్యుమరేషన్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి వివరాలు నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శైలత, అర్చన, అరుణ్, లింగారెడ్డి, రాజు, గిరి తదితరులు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.

## మెరుగైన వైద్యం కొరకు 1,50,000 ఎల్ఓసిని అందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో లబ్ధిదారునికి అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**నందిగామ జూలై 28 (ప్రజా జ్యోత)** షాద్ నగర్ పట్టణంలోని రామ్ నగర్ కాలనీ కి చెందిన ఓరగంటి ముత్యాలు అత్యవసర వైద్య సహాయార్థం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సహాయం కోరక స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మెరుగైన వైద్య చికిత్స కొరకు తన సిఫారసుతో 1,50,000 ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారునికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయం షాద్ నగర్ కౌన్సిలర్ వాణి పాండురంగారెడ్డి మాజీ కౌన్సిలర్ నందకిషోర్ చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు ఓరగంటి రవీందర్, ఎల్లయ్య బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు టీఎన్జీఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సైనీ (ముజీబ్) గారు, టీజీఓఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం.బి. కృష్ణ యాదవ్ గారు గౌరవనీయులైన ఎమ్మెల్సీ శ్రీ ప్రొఫెసర్ కోదండరాం గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విశేషంగా పాల్గొని, ఉద్యమ విజయానికి తమ వంతు సేవలందించిన హైదరాబాద్ జిల్లా ఉద్యమ ముందువరుస యోధులందరి పేర్లను ప్రభుత్వం గుర్తించి, వారికి తగిన గౌరవం కల్పించేలా తమ సిఫారసు అందించాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైందని, వారి త్యాగాలు మరియు సేవలకు సముచిత గుర్తింపు లభించడం అవసరమని ఈ సందర్భంగా వివరించారు.
వినతిపత్రాన్ని స్వీకరించిన శ్రీ ప్రొఫెసర్ కోదండరాం గారు ఎంతో సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణ ఉద్యమంలో విశేష కృషి చేసిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగేలా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చిరస్థాయిగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి గౌరవించే ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారికి శ్రీ కోదండరాం గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో సేవలందించిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు లభించాలని ఆయన ఆకాంక్షించారు.

## సంప్రదాయాలు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత



**శామీర్ పేట్, జూలై 28 (ప్రజాజ్యోతి)** మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ జాం రవి తెలిపారు. మూడు చింతలపల్లి మున్సిపల్ లక్ష్మాపూర్ తండాలో సీత్లా పండుగ వేడుక జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ జాము రవి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జామ్ రవి మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమని తెలిపారు. గ్రామ ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మణ్, హీరలాల్, వెంకటేష్, సికిందర్, నందం, వెంకటేష్, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువలో ఆధునిక వైద్యం

అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న 1000 పడకల టిమ్స్ ఆసుపత్రి
.పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, జూలై 28. (ప్రజా జ్యోతి):** ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న 1000 పడకల తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రి నిర్మాణ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్మాణ పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని సూచించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేసి ఆసుపత్రిని త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే అల్వాల్‌తో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు మరింత చేరువ అవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## మొండ్యాగులో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

- పుష్పగిరి ఐ ఫౌండేషన్ సహకారంతో... నేత్ర వైద్య సేవలు
- కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు అబ్దుల్ ఘని



**చేవెళ్ల జూలై 28(ప్రజా జ్యోతి):** కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పుష్పగిరి ఐ ఫౌండేషన్ సహకారంతో ఊరెళ్ల వార్డు మొండ్యాగు గ్రామంలోని మైనార్టీ కమ్యూనిటీ హాల్‌లో ఎం.డీ. అబ్దుల్ ఘని ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 29వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో నిపుణులైన నేత్ర వైద్యులచే కంటి పరీక్షలు, వైద్య సలహాలు అందించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. దృష్టి సమస్యలకు మెరుగైన పరిష్కారాలు అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని 9949464672 నెంబర్ సంప్రదించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## ఫ్యూచర్ సిటీ కమిషనర్ కె.శశాంక ఐఏఎస్ ను కలిసిన కాంగ్రెస్ నేత గుజ్జుల మహేష్



**తలకొండపల్లి, జూలై 27 (ప్రజాజ్యోతి)** ఫ్యూచర్ సిటీ కమిషనర్ గా మరియు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (టిజిఐఐసి) వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గా నియమితులైన కె.శశాంక ఐఏఎస్‌ని కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ శశాంకకి పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో తలకొండపల్లి మండల పరిధిలోని పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలపై చర్చించినట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు ద్వారా రంగారెడ్డి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు వచ్చే అవకాశాలను వినియోగించుకునే దిశగా కృషి చేయాలని మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనస్థలిపురం ట్రాఫిక్ ఎస్ఐ బొలిశెట్టి శ్రీనివాస్ బదిలీ



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 28 (ప్రజాజ్యోతి)** వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన బొలిశెట్టి శ్రీనివాస్ మంగళవారం బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు వీడ్కోలు పలుకుతూ ఆయనపై పూల వర్షం కురిపించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని బాధాతప్త హృదయాలతో ఆయనకు వీడ్కోలు పలికారు.

## యెన్కెపల్లి జిల్లా పరిషత్ స్కూల్ వర్షపు నీటిని ఒడిసిపట్టండి.. భావితరాలకు భద్రమైన భవిష్యత్తు అందించండి



**మొయినాబాద్ :జూలై 28( ప్రజా జ్యోతి)** జల్ సంచయ్ జన భాగీదారి 3.0 కార్యక్రమంలో భాగంగా "క్యాచ్ ది రైన్ ప్రచారాన్ని యెన్కెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన సంచాలకురాలు ఆదేశాల మేరకు మొయినాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వర్షపు నీటి సంరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, ప్రతి ఇంటిలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల అవసరం, నీటి వినియోగంలో పొదుపు, నీటి కాలుష్య నివారణ వంటి అంశాలపై ఉపాధ్యాయులు, అధికారులు వివరించారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా ప్రతిజ్ఞ చేసి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా "ప్రతి నీటి బొట్టును కాపాడండి -- భావితరాల భవిష్యత్తును భద్రపరచండి" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకు, సమాజానికి చేరవేయాలని అధికారులు పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో నీటి సంరక్షణపై బాధ్యత పెంపొందించడం, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయాభివృద్ధికి జలసిరి కార్యక్రమం దోహదం

ఫార్మ్ పాండ్ ప్రారంభించిన ఏసీఎల్బీ, డీపీఓ, ఎంపీడీఓ
వర్షపు నీటి సంరక్షణతో రైతులకు మేలు




**మొయినాబాద్ :జూలై 28( ప్రజా జ్యోతి)** వ్యవసాయ రంగ అభివృద్ధి, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా మొయినాబాద్ మండలంలో నూతనంగా నాగిరెడ్డి గూడ నిర్మించిన ఫార్మ్ పాండ్ వ్యవసాయ గుంట మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కె. కొప్పిశెట్టి కిరణ్ మహి, ఏసీఎల్బీవి. సురేష్ మోహన్, జిల్లా పంచాయతీ అధికారి బి. హిమబిందు, మండల అభివృద్ధి అధికారి ముఖ్య అతిథులుగా హాజరై ఫార్మ్ పాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రైతులు వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకునేందుకు ఫార్మ్ పాండ్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ గుంటల ద్వారా భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు పంటలకు అవసరమైన సమయంలో నీటి కొరత లేకుండా సాగు చేయవచ్చని వివరించారు. వర్షాధార వ్యవసాయానికి ఇవి ఎంతో మేలు చేస్తాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల పరిరక్షణకు, వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. రైతులు నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి చుక్క నీటిని ఆదా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాయదుర్గ నూతన ఇన్స్పెక్టర్ భూపతిని కలిసిన కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి, జూలై 28 (ప్రజాజ్యోతి):** రాయదుర్గం పోలీస్ స్టేషన్ గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం పోలీస్ స్టేషన్ కు నూతనంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు చేపట్టిన భూపతి ని మంగళవారం శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాయిబాబా భూపతి కి శుభాకాంక్షలు తెలియజేసి, ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖకు, ప్రజా ప్రతినిధులకు మధ్య సమన్వయం ముఖ్యమని అన్నారు. ప్రాంత ప్రజల భద్రత కోసం కృషి చేయాలని కోరారు. నూతన ఇన్స్పెక్టర్ కూడా ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజల భద్రతే లక్ష్యం.. చెట్ల కొమ్మల తొలగింపు



. స్వంత నిధులతో ట్రాక్టర్ ఏర్పాటు చేసిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ బోయిన్ పల్లి, జూలై 28. (ప్రజా జ్యోతి): ఓల్డ్ బోయిన్‌పల్లి ఆర్.ఆర్. నగర్ రోడ్ నెం. 10లో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ప్రమాదకరమైన చెట్ల కొమ్మలను తొలగించేందుకు ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తన స్వంత నిధులతో ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు చేపట్టించారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించిన ఆయన, రోడ్డుపై వేలాడుతున్న మరియు విరిగి పడిన చెట్ల కొమ్మలను తొలగించే పనులను పర్యవేక్షించారు. దీంతో వాహనదారులు, పాదచారులకు ఎదురవుతున్న ప్రమాదం తొలగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల భద్రత, కాలనీ పరిశుభ్రత తనకు అత్యంత ప్రాధాన్యమని అన్నారు. రోడ్డుపై ఉన్న చెట్ల కొమ్మల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వెంటనే వాటిని తొలగించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు.

# ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలి

**ఎస్ఐఆర్ ప్రక్రియపై కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం దిశానిర్దేశం**

**చేవెళ్లలో ప్రవాస్ యోజన.. కార్యకర్తలతో కలిసి భోజనం, రాత్రి బస**



**చేవెళ్ల, జూలై 28 (ప్రజా జ్యోతి):** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చేపట్టిన ప్రవాస్ యోజన కార్యక్రమం చేవెళ్ల మండలంలోని ఈర్లపల్లి గ్రామం బూత్ నంబర్ 279లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్, బి. జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు. బూత్ బీఎల్ఏ-2 మహేందర్ రెడ్డి ఇంట్లో కార్యకర్తలతో కలిసి భోజనం చేసిన అనంతరం, కార్యకర్తల ఇంట్లోనే రాత్రి బస చేశారు. నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ఎస్. రత్నం మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను గ్రామాలు, వార్డుల స్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా బూత్ స్థాయి కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణ, అవసరమైన పత్రాల సేకరణ, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాల్లో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. సమస్యలు ఎదురైన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి మండలం, మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షిస్తూ నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో కొనసాగేందుకు పార్టీ నాయకులు ప్రజలకు సహకరించాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్, మండల ప్రభారి గాలయ్య, సీనియర్ నాయకులు చందిప్ప శ్రీనివాస్, తాటికొండ కరుణాకర్ గౌడ్, శివ, నవీన్, మనీష్, ఉరడి శివ ముదిరాజ్, వరాల శివ గౌడ్, కటిక పండు, కావలి పవన్, ముంద్రిక బంటి గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చేందుకు పరిశీలన

**కొడంగల్ జులై 28 ప్రజాజ్యోతి న్యూస్:** గుడిసెల్లో నివసిస్తున్న అర్హుల గుర్తింపునకు ప్రత్యేక సర్వే నిర్వహించి ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.

మంగళవారం కొడంగల్ కాడ కార్యాలయం లో బొంరాస్ పేట్, దౌల్తాబాద్, దుద్యాల్, కొడంగల్ మున్సిపల్ పరిధి లో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా సర్వే చేసి, గృహ సదుపాయాలకు అర్హులైన వారిని గుర్తించి, సంబంధిత ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి పంపించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ఒక్క కుటుంబం కూడా సర్వేలో మిగిలిపోకుండా పారదర్శకంగా, నిష్పాక్షికంగా సర్వే నిర్వహించాలని సూచించారు. గ్రామ, వార్డు స్థాయిలో



అధికారులు సమన్వయంతో పనిచేసి, లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి జాబితాలను సిద్ధం చేయాలన్నారు.

సర్వేలో గుర్తించిన అర్హుల వివరాలను సంబంధిత మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి, గృహ మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనలను సకాలంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

కొడంగల్ లో నిర్మాణం లో ఉన్న 2దీఎఖ ఇండ్ల ను పరిశీలించి, త్వరిత గతిన పూర్తి చేయాలనీ సంబంధిత కాంట్రాక్టర్ లకు ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రేని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్,,జడ్ పి సి ఓ సుధీర్, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, హోసింగ్ పి డి ముక్రమ్ బాబా, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్,ఎం పి డి ఓ లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి

**కొడంగల్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ తోటలను పరిశీలించిన జిల్లా ఉద్యానవన �c పట్టు పరిశ్రమల అధికారి శ్రీ ఎం.ఏ. సత్తార్**




**కొడంగల్ జులై 28 ప్రజా జ్యోతి న్యూస్ :** వికారాబాద్ జిల్లా ఉద్యానవన c పట్టు పరిశ్రమల అధికారి శ్రీ ఎం.ఏ. సత్తార్ మంగళవారం కొడంగల్ నియోజకవర్గంలోని ఆయిల్ పామ్ రైతులు శ్రీ వెంకటరాములు గౌడ్ మరియు శ్రీ పోలేపల్లి వెంకట్ రెడ్డి గారి ఆయిల్ పామ్ తోటలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన శ్రీ ఎం.ఏ. సత్తార్ ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంట అని తెలిపారు. అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం, సమయానుకూలంగా ఎరువుల వినియోగం, సమర్థవంతమైన నీటి యాజమాన్యం, తోట నిర్వహణ మరియు పంట సంరక్షణ చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల రైతులు ఫార్మ్ పాండ్ (ఖీఱతీవ ూశీఅఎ) ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని పొందడంతో పాటు పంటకు అవసరమైన నీటిని నిల్వ చేసుకుని ఎండాకాలంలో కూడా సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని వివరించారు. అదేవిధంగా బోర్‌వెల్ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం సంవత్సరానికి ?4,200 ప్రోత్సాహకాన్ని అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు అందిస్తున్న సబ్సిడీలను వివరిస్తూ,

ఎస్సీ / ఎస్టీ రైతులకు -- 90% సబ్సిడీ
బీసీ రైతులకు -- 80% సబ్సిడీ
ఓసీ రైతులకు -- 70% సబ్సిడీ

అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం హకీంపేట్ సమీపంలో ఏర్పాటు కానున్న ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా పండించిన తాజా ఆయిల్ పామ్ గెలలను సమీపంలోనే విక్రయించే అవకాశం, రవాణా వ్యయాల తగ్గింపు, సకాలంలో కొనుగోలు మరియు ప్రభుత్వం నిర్ణయించే మద్దతు ధర ప్రకారం స్థిరమైన మార్కెట్ లభించడం వల్ల రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు మరియు మార్కెటింగ్ సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగును చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా ఉద్యానవన c పట్టు పరిశ్రమల అధికారి శ్రీ ఎం.ఏ. సత్తార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు, ఫీల్డ్ సిబ్బంది మరియు ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు.

# రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సాగు చేయాలి

**-ఆరుతడి పంటలతోనే రైతులు ప్రాధాన్యతనివ్వాలి**
**-వ్యవసాయ అధికారుల సూచనలు విధిగా పాటించాలి**
**-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**




**తాండూరు జులై 27 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం అంతారం రైతువేదికలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలోని వ్యవసాయ పరిస్థితులు, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు, రైతుల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి వినియోగాన్ని తగ్గించే విధంగా ఆరుతడి పంటల సాగుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు అందించే పంటలను సాగు చేయడం ద్వారా సాగు ఖర్చులు తగ్గి, రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని రైతులకు మంత్రి, ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

అనంతరం ఆదర్శ రైతులను తాండూరు ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ వెంకటయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ఏ డి వో కవిత, తాండూరు ఏడిఏ అరుణ, ఎ ఓ కొమరయ్య ,కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్,ఏఈవో సుమ, పలువురు సర్పంచ్ లు, మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జల సంరక్షణ, నీటి వనరుల సామర్థ్యంపై అవగాహన

## సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో సమావేశం



**యాచారం, జులై 28 (ప్రజాజ్యోతి):** తాడిపర్తిలో సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో ఎంపీఓ శ్రీలత జలసిరి పంట కుంటలపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఫాం పాండ్ ల (పంట కుంటలు) జల సంరక్షణ ప్రాధాన్యత నీటి వనరుల సామర్థ్యంపై అవగాహన కల్పించారు. ఫాం పాండ్ ల నిర్మాణాలతో వర్షం నీటిని సంరక్షించడానికి భూగర్భ జలాల నీటిమట్టం పెంపొందించేలా దోహదపడతాయన్నారు. వివిజి రామ్ పథకం ద్వారా వ్యవసాయ క్షేత్రాల్లో ఫాం పాండ్ ల ద్వారా వర్షం నీరు నిల్వ ఉండేలా ఊట కుంటలు నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, సెక్రటరీ శివకుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఫాం పాండ్ ల నిర్మాణాలతో భూగర్భ జలాల పెంపు

**సర్పంచ్ బెల్లీ అశోక**




**యాచారం, జులై 28 (ప్రజాజ్యోతి):** మాల్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బెల్లీ అశోక్ ఆధ్వర్యంలో జలసిరి పథకంపై జలసిరి పోస్టర్లను ప్రదర్శిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. సర్పంచ్, టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణమాచారి మాట్లాడుతూ వ్యవసాయ పొలాల్లో రైతులంతా ఫారం పాండ్లను నిర్మించుకోవాలన్నారు. రైతుల పంటల అవసరాలకు అనుగుణంగా ఫారం పాండ్లు (ఊట కుంటలు) వర్షం నీటిని నిలువ చేసుకుంటాయని పేర్కొన్నారు. ఎల్ నినో ప్రభావ పరిస్థితులపై వివిజి రాంజీ పథకం ద్వారా జల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మేలైన పర్యావరణహితం కోసం మొక్కలను విరివిగా నాటాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి దేవాలయం లాంటిది:

**కొడంగల్ జులై 28 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం కొడంగల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే వైద్య అధికారులు అంకితభావంతో పని చేయాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులకు అధికంగా వచ్చేది పేదప్రజలు మాత్రమేనని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు.మౌళిక వసతులు కల్పించడం మా బాధ్యత అయితే మంచి చికిత్స అందించడం వైద్యుల బాధ్యత అని ఆయన అన్నారు. పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచాలని,మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పోకుండా మన ఆసుపత్రిలోనే వైద్య సేవలు అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి దేవాలయం లాంటిదని, చిన్న చిన్న సమస్యలను అధిగమించి అభివృద్ధి చేసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే డెలివరి లలో ముందంజలో ఉన్న పేరును కాపాడుకోవాలని అన్నారు. వైద్య విద్యా పరిషత్, మెడికల్ కళాశాల వారి అధ్వర్యంలో తాండూర్ లో ఉన్న మెడికల్ కళాశాల రెండు సంవత్సరాల తర్వాత హకీంపేట్ కు తరలించడం జరుగుతుందని అప్పటివరకు మెడికల్ కళాశాల తాండూర్ లోనే కొనసాగుతుందని అయన తెలిపారు




కోడంగల్ మున్సిపల్ చైర్మెన్ ప్రశాంత్ మాట్లాడుతూ కొడంగల్ ఆసుపత్రిని సెప్టెంబర్ చివరిలోగా పూర్తి చేసి ప్రారంభించాలని అన్నారు ఆస్పత్రికి కావాల్సిన సామాగ్రిని సమకూర్చాలని వైద్యులను సైతం పూర్తిస్థాయిలో నియమించాలని కోరారు. సమావేశము లో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజు, జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ మాలతి, టి డి ఆర్ ఐఎంఏ ప్రెసిడెంట్ జయప్రసాద్, టీజీ ఎమ్ఈ ఐడీసీ ఈఈ రామ్మోహన్ రెడ్డి ,ఆర్ఎంఒలు సునీల్ రవీంద్ర సిహెచ్చి సుపరింటెన్డేంట్ చంద్రప్రియ, డి ఎం హెచ్ ఓ సుధాకర్ లాల్ ,డీ సి హెచ్ ఎస్ డాక్టర్ ఆనంద్,డాక్టర్ పద్మ, వైద్యులు సాకేత్ తదితరులు ఉన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com